క్లుప్తంగా

ఉచిత కంటి వైద్యశిబిరం

చిట్యాల: మండలంలోని తాళ్ళవెల్లెంల గ్రామంలో ఎంఎస్ రెడ్డి లయన్స్ క్లబ్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని శుక్రవారం సర్పంచ్ జనగాం రవీందర్‌గౌడ్ ప్రారంభించారు. ఈ శిబిరంలో 130 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను ఉచితంగా అందజేశారు. డాక్టర్లు కే.శ్రీదేవి, కిరణ్, సుజిత, ఫార్మసీ సూపర్‌వైజర్ వీరారెడ్డి, ఏఎన్‌ఎంలు శైలజ, స్వరాజ్యం పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కేతేపల్లి : మండల కేంద్రంలోని మోడల్‌స్కూల్‌లో ఆరో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు గంటల ప్రాతిపదికన బోధించేందుకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సబితారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. తెలుగు, హిందీ, ఇంగ్లిష్, సైన్స్ సబ్జెక్టులు బోధించేందుకు అర్హులైన అభ్యర్థులు తమ విద్యార్హత సర్టిఫికెట్ల జిరాక్స్‌లను జతచేసి ఈ నెల 14వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

గడువు పెంచాలని వినతి

మర్రిగూడ : గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి గడువు పెంచాలని కోరుతూ డిప్యూటీ తహసీల్దార్ తారకరామన్‌కు సీపీఎం మండల కమిటీ సభ్యులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య , సహాయ కార్యదర్శి నీలకంఠ రాములు, నర్సింహగౌడ్ ఉన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

మర్రిగూడ : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి అధ్యక్షతన శనివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ జె.వెంకటేశ్వర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండల ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరుకావాలని అన్నారు.

13న యుద్ధభేరి ఆత్మగౌరవ సభ

నల్లగొండ టౌన్ : కోరుట్లలో ఈ నెల 13న నిర్వహించే పద్మశాలి యుద్ధభేరి ఆత్మగౌరవ సభకు జిల్లా నుంచి పద్మశాలీలు భారీ సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని పద్మశాలీ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వారిరాల సర్వయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక పోపా కార్యాలయంలో సభ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.

నిరుద్యోగ భృతి ఇవ్వాలి

నల్లగొండ టూటౌన్ : నిరుద్యోగులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం నిరుద్యోగ భృతి ఇవ్వాలని కోరుతూ బీజేవైఎం నాయకులు శుక్రవారం కలెక్టరేట్ ఏఓ మోతిలాల్‌కు వినతి పత్రం అందజేశారు. బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ఐతరాజు సిద్ధు, పట్టణ అధ్యక్షుడు ప్రసాద్, దుర్గ, కిషన్, భరత్, ఈశ్వర్, గడ్డం మహేష్, భిక్షం ఉన్నారు.

ఆర్డీఓ సమావేశం

రామగిరి(నల్లగొండ): నల్లగొండ ఆర్డీఓ కార్యాలయంలో శుక్రవారం డివిజన్‌లోని తహసీల్దార్లు, సర్వేయర్లతో ఆర్డీఓ రవి శుక్రవారం సమావేశం నిర్వహించారు. గృహలక్ష్మి, జీఓ నంబర్ 58, 59, డబుల్ బెడ్ రూం ఇళ్లు, కల్యాణ లక్ష్మి, షాదీముబారక్, నూతన జీపీ భవనాలు, భూ సేకరణ అంశాలపై చర్చించారు.

గొర్రెల పంపిణీ

చండూరు(గట్టుప్పల్) : తేరట్‌పల్లి గ్రామంలో 11 యూనిట్ల గొర్రెలను ఎంపీపీ పల్లె కళ్యాణి, జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం శుక్రవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సర్పంచ్ వీరమళ్ళ శ్రీశైలం, డాక్టర్ బాలకృష్ణ, ఎంపీటీసీ గొరిగె సత్తయ్య, మలిగే శ్రీశైలం పాల్గొన్నారు.

మంచినీటి ట్యాంకు ఏర్పాటు

నాంపల్లి : పెద్దాపురం ఆదర్శ పాఠశాలలో సుదనబోయిన చంద్రయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు మల్లయ్య రూ.20వేల విలువ గల మంచినీటి ట్యాంకును నిర్మించి శుక్రవారం ప్రారంభించారు. ప్రిన్స్‌పాల్ కవిత, నాంపల్లి కిరణ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

డ్రాయింగ్ పోటీలు

చండూరు(గట్టుప్పల్) : గట్టుప్పల్ లైట్ అండ్ లైఫ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు శుక్రవారం సైన్స్ ఫెయిర్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. సర్పంచ్ ఇడెం రోజా, ఉపాధ్యాయులు, యూత్ సభ్యులు వినయ్‌కుమార్, బి సుభాష్, ఎస్.రాజు, ఎమల్లేష్, జి.సురేష్, విజయ్‌కుమార్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

అర్హులకు రుణాలివ్వాలి

నకిరేకల్ : దళితబంధు, వృత్తిదారులకు వ్యక్తిగత రూ.లక్ష సాయాన్ని అర్హులందరికీ ఇవ్వాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి కోరారు. నకిరేకలోని సీపీఎం కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, తుమ్మల వీరారెడ్డి, కందాల ప్రమీల, నారి అయిలయ్య, రాచకొండ వెంకట్‌గౌడ్, వంటిపాక వెంకటేశ్వర్లు, ఏర్పుల తాజేశ్వర్, వంటిపాక కృష్ణ, సాకుంట్ల నర్సింహ, కొప్పుల అంజయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

మూడు మండలాల్లో 2,109 దరఖాస్తులు

- గృహలక్ష్మి పథకానికి ఈ నెల 10న ముగిసిన గడువు
- 20వ తేదీలోగా పరిశీలన
- అనంతరం కలెక్టర్ ఆధ్వర్యంలో అర్హుల ఎంపిక



దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

కనగల్ : ఇళ్లు లేని పేదలు ఇళ్లు కట్టుకోవడానికి గృహలక్ష్మి పథకం ద్వారా మూడు లక్షల రూపాయలు ఇస్తామని ప్రభుత్వం చెప్పడంతో నిరుపేదలకు ఆశలు చిగురించాయి. ఈ నెల 8 నుంచి 10వ తేదీ వరకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం ప్రకటించడంతో మొదటి దశలో నల్లగొండ నియోజకవర్గంలోని కనగల్, తిప్పర్తి, నల్లగొండ రూరల్ మండలాల్లో 2109 మంది దరఖాస్తు చేసుకున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. కనగల్ మండలంలో 31 గ్రామాలు ఉండగా 870 దరఖాస్తులు, తిప్పర్తి మండల పరిధిలో 26 గ్రామాలు ఉండగా 674, నల్లగొండ రూరల్ మండల పరిధిలో 31 గ్రామాలకు గాను 565 మంది గృహలక్ష్మి పథకం కోసం దరఖాస్తులు చేసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ నెల 20లోగా దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ పూర్తిచేసి కలెక్టర్ ఆధ్వర్యంలో అర్హులను ఎంపిక చేయనున్నారు. జిల్లా మంత్రి ఆమోదంతో లబ్ధిదారుల జాబితా సిద్ధం చేస్తారు. 10వ తేదీ తర్వాత వచ్చిన దరఖాస్తులను రెండో విడతలో పరిశీలించనున్నారు.

గృహలక్ష్మి పథకం నిబంధనలు..

గృహలక్ష్మి పథకంలో లబ్ధిదారులుగా మహిళలను ఎంపిక చేస్తారు. ఇంటి నిర్మాణానికి కావాల్సిన ఖాళీ స్థలం లబ్ధిదారులు లేదా కుటుంబ సభ్యుల పేరున ఉండాలి. లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యుల పేరిట ఆహార భద్రత కార్డు ఉండాలి. నచ్చిన డిజైన్‌లో ఇంటిని నిర్మించుకోవచ్చు. లబ్ధిదారులు అదే ప్రాంతానికి చెందిన వారై ఉండి ఆధార్, ఓటర్ ఐడీ కార్డులు కలిగి ఉండాలి. ఈ పథకం రెండు పడకల ఆర్‌సీసీ ఇంటి నిర్మాణానికే వర్తిస్తుంది. ఇప్పటికే ఆర్‌సీసీ రూఫ్‌తో కూడిన ఇల్లు ఉన్నా, జీఓ 59 కింద లబ్ధిపొందినా ఈ పథకం వర్తించదు. నియోజకవర్గానికి 3000 ఇళ్లు కేటాయిస్తారు. ప్రతి నియోజకవర్గంలోని ఎస్సీలు 20 శాతం, ఎస్టీలు 10 శాతం, బీసీ, మైనార్టీలతో కలిపి 50 శాతం లబ్ధిదారులు ఉండాలి. మొత్తం లబ్ధిదారుల్లో 5 శాతం దివ్యాంగులు ఉండాలి. ఎంపికైన లబ్ధిదారులకు ఇంటి నిర్మాణానికి మూడు విడతల్లో నగదు అందజేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.

పానుగోడులో డబుల్ బెడ్ రూం ఇళ్లు..

కనగల్ మండల వ్యాప్తంగా ఇప్పటిదాకా పానుగోడు గ్రామంలో మాత్రమే ప్రభుత్వం 75 డబుల్ బెడ్‌రూం ఇళ్లను నిర్మించింది. చర్లగౌరారం గ్రామంలో నిర్మాణ దశలో ఉన్నాయి. ఈ రెండు గ్రామాల్లో మినహా మండలంలోని ఏ ఒక్క గ్రామంలో ఇప్పటి వరకు డబుల్ బెడ్ రూం ఇళ్లను నిర్మించలేదు. పానుగోడులో నిర్మించిన ఇళ్లను అర్హులకు అందించడం ప్రజాప్రతినిధులకు, అధికారులకు తలనొప్పిగా మారింది.

గుడిసెలో ఉంటున్నాం



కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నా. నాకు ముగ్గురు ఆడపిల్లలు, కుమారుడు ఉన్నారు. నాకు ఉన్న జాగాలోనే గుడిసె వేసుకుని ఉంటున్నాం.గృహలక్ష్మి పథకంలో దరఖాస్తు చేసుకున్న. నాలాంటి పేదలకు పథకం వర్తింజేస్తే ప్రభుత్వానికి రుణపడి ఉంటా.

– యాకాలపు బాలకృష్ణ, శాబ్దుల్లాపురం

రేకుల ఇంట్లో జీవిస్తున్నాం



ఇల్లు కట్టుకునే స్థోమత లేక రేకులు వేసుకుని జీవనం సాగిస్తున్నాం. ప్రభుత్వ ఇంటికి రూ.3 లక్షలు ఇస్తామని చెబుతోంది. మాది పెద్ద కుటుంబం కావడంతో మాకు పథకం వర్తింజేస్తే మరికొంత నగదు కలుపుకుని పక్కా ఇళ్లు నిర్మించుకుంటాం.

– బొడ్డు నాగరాజు, రేగట్టె

నిరుపేదలకు న్యాయం చేయాలి



రాజకీయ జోక్యం లేకుండా నిరుపేదలను గుర్తించి అర్హులైన వారికే గృహలక్ష్మి పథకం వర్తింపజేయాలి. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిజమైన అర్హులను అధికారులు గుర్తించాలి. నిరుపేదలకు న్యాయం చేయాలి.

– కలకూరి నాగరాజు చర్లగౌరారం

రాష్ట్ర సమగ్రాభివృద్ధే సీఎం కేసీఆర్ లక్ష్యం





గురుజాల గ్రామంలో కళాకారులతో కలిసి నృత్యం చేస్తున్న తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్

శాలిగౌరారం : రాష్ట్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. శాలిగౌరారం, రామగిరి, గురుజాల గ్రామాల్లో శుక్రవారం రూ.1.20 కోట్ల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ముందుగా తహసీల్దార్ కార్యాలయంలో 63 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు. శాలిగౌరారం గ్రామపంచాయతీ పరిధిలోని బాలిశెట్టిగూడెంలో రూ.5 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఎస్సీ కమ్యూనిటీహాల్‌కు శంకుస్థాపన చేశారు. రూ.19 లక్షల నిధులతో నిర్మించిన శాలిగౌరారం గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. రామగిరిలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రామపంచాయతీ కార్యాలయానికి శంకుస్థాపన చేసి రూ.12.60 లక్షల వ్యయంతో నిర్మించిన వైకుంఠధామం, పల్లెప్రకృతి వనాన్ని ప్రారంభించారు. గురుజాల గ్రామంలో రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను, రూ. 20 లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని, ఎమ్మెల్యే సొంత నిధులు రూ. 2.50 లక్షలతో చేపట్టిన మసీదు ప్రహరీ, సర్పంచ్ గుండా శ్రీనివాసులు సొంత ఖర్చులతో రూ.1.50 లక్షలతో దోభీఘాట్‌కు వేసిన బోరుమోటార్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం పనిచేయడమే తన లక్ష్యమన్నారు. ఎంపీపీ గంట లక్ష్మమ్మ, జెడ్పీటీసీ ఎర్ర రణీల, వైస్ ఎంపీపీ కందుల అనిత, సింగిల్‌విండో చైర్మన్ తాళ్ళూరి మురళి, వైస్ చైర్మన్ చామల మహేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుజిలాల్ శేఖర్‌బాబు, సర్పంచ్‌లు బట్ట హరిత, బండారు శంకర్, గుండా శ్రీనివాసులు, ఎంపీటీసీలు సైదమ్మ, పాక రాములు, నక్క శంకరమ్మ, తహసీల్దార్ పాల్‌సింగ్, ఎంపీడీఓ లక్ష్మయ్య, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న తదితరులు పాల్గొన్నారు. ముందుగా అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించేందుకు వచ్చిన ఎమ్మెల్యేకు మహిళలు, కోలాట కళాకారులు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే కూడా కళాకారులతో కలిసి నృత్యం చేశారు.



గురుజాలలో గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

నాలా పనులు త్వరగా పూర్తి చేయాలి



అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్

నల్లగొండ టూటౌన్ : పట్టణంలో చేపడుతున్న నాలా (వరద కాల్వలు) పనులు త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ కేవీ. రమణాచారి అన్నారు. నీలగిరి పట్టణంలోని 32వ వార్డులో రూ.2 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న నాలా పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నాలా పనులు చేపట్టే సమయంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత కాంట్రాక్టర్లకు సూచించారు. పనులు నాణ్యతతో చేపట్టేలా ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. అనంతరం బీట్ మార్కెట్‌లో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులను పరిశీలించి సెప్టెంబర్‌లోగా పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. హరిత శుక్రవారంలో భాగంగా 48వ వార్డు చింతల పార్కులో మొక్కలు నాటి నీళ్లు పోశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఈఈ రాములు, ప్రజారోగ్యశాఖ ఈఈ సత్యనారాయణ, ఏసీపీ నాగిరెడ్డి, డీఈ అశోక్, ఏఈ దిలీప్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు ఉన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా



ధర్నా చేస్తున్న మునుకుంట్ల గ్రామస్తులు

కట్టంగూర్ : అక్రమ భూమి పట్టాలను రద్దు చేయాలని కోరుతూ శుక్రవారం మండలంలోని మునుకుంట్ల గ్రామానికి చెందిన ప్రజలు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ సర్వే నెంబర్ 772, 8లలో అన్నదమ్ములైన నూకల కృష్ణారెడ్డి, శంకర్‌రెడ్డిలకు చెందిన 2ఎకరాల 36 గుంటల భూమిని 50 సంవత్సరాల క్రితం కొనుగోలు చేసి ఇళ్లు నిర్మించుకొని జీవనం సాగిస్తున్నామని తెలిపారు. సర్వే నంబర్ 772లో గల భూమిని గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుని, అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేసి తమకు న్యాయం చేయాలని కోరారు. అనంతరం తహసీల్దార్ డి. స్వప్నకు వినతి పత్రం అందజేశారు. గడుసు సుధీర్‌రెడ్డి, సీహెచ్ ఐలయ్య, కోడి పరందాములు, గురువయ్య, పిచ్చయ్య, శివ, చింతల జ్యోతి, పూలమ్మ, ధనమ్మ, యల్లయ్య, పద్మ, జానమ్మ, రవి, పిచ్చమ్మ, యాదమ్మ ఉన్నారు.

రెండో ఏఎన్‌ఎంలను రెగ్యులరైజ్ చేయాలి



ర్యాలీ నిర్వహిస్తున్న ఏఎన్‌ఎంలు

నల్లగొండ టౌన్ : రెండో ఏఎన్‌ఎంలను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుంచి గడియారం సెంటర్ వరకు రెండో ఏఎన్‌ఎంలు భారీ ర్యాలీ నిర్వహించి గడియారం సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ 16 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఏఎన్‌ఎంలను నేటికీ రెగ్యులరైజ్ చేయకపోవడం అన్యాయమన్నారు. ఎలాంటి పరీక్షలు పెట్టకుండా వారిని రెగ్యులరైజ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రత్నకుమారి, వై.శోభారాణి, జె.లలిత, సులోచన, పద్మ, ఎం.పార్వతి, జి.పుష్ప, సీహెచ్.చంద్రకళ, అండమ్మ, గీత, నాగమణి, సైజియ, భాగ్య, సువర్ణ, టి.మంజుల, సరిత, కె.అనిత, రేణుక, సంతోష, గీతారాణి, హరిత, కవిత, భవాని, లెనిన్ పాల్గొన్నారు.

ఘనంగా సీత్లా పండుగ



వేడుకల్లో పాల్గొన్న గిరిజనులు

నాంపల్లి : మండలంలోని రాందాస్‌తండాలో గిరిజనులు శుక్రవారం సీత్లా పండుగను ఘనంగా జరుపుకున్నారు. సర్పంచ్ మేగావత్ నీలారవి నాయక్, గోపాల్‌నాయక్, పూజారి హనుమాన్, లాల్‌నాయక్, సర్దార్‌నాయక్, వినోద్‌నాయక్, రమేష్, నాగ, జగన్, అశోక్, భాషా పాల్గొన్నారు.

జాతీయ గ్రంథాలయ దినోత్సవం

రామగిరి(నల్లగొండ): డాక్టర్ ఎస్ఆర్. రంగనాథన్ 131వ జయంతి సందర్భంగా శుక్రవారం నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాలలో జాతీయ గ్రంథాలయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగనాథన్ చిత్రపటానికి అధ్యాపకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. కళాశాల లైబ్రరీ విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఏ.దుర్గాప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అంతటి శ్రీనివాస్, అధ్యాపకులు డాక్టర్ కృష్ణ కౌండిన్య, యాదగిరి, సుబ్బారావు, ఎన్.దీపిక, యాదగిరిరెడ్డి, వెంకట్‌రెడ్డి, ఎస్.శ్రీనాథ్‌పటేల

క్రీడా సామగ్రి అందజేత

చిట్యాల : వనిపాకల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దశమి ల్యాబ్స్ పరిశ్రమ సమకూర్చిన క్రీడా సామగ్రిని ఆ పరిశ్రమ హెచ్ఆర్ అశోక్ శుక్రవారం హెచ్‌ఎం కౌసల్యకు అందజేశారు. సర్పంచ్ మేడి లింగమ్మ నర్సింహ, ఉప సర్పంచ్ చాపల సతీష్, ఎస్ఎంసీ చైర్మన్ ఎం.ఉపేందర్, జెడ్పీహెచ్ఎస్ హెచ్‌ఎం దంతూరి సైదులుగౌడ్, వార్డు సభ్యులు మేడి ఉపేందర్, ఉపాధ్యాయునులు స్వరూప, జ్యోతి, శంకుతల పాల్గొన్నారు. అదేవిధంగా తాళ్ళవెల్లెంల గ్రామ విద్యార్థులకు ఆ గ్రామ సర్పంచ్ జనగాం రవీందర్‌గౌడ్ టైలు, బెల్ట్‌లు అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యార్థుల బహుమతులు ఇచ్చేందుకు ఐదు వేల రూపాయలు అందజేశారు. ఎస్ఎంసీ చైర్మన్ జోగు లావణ్య లింగస్వామి, హెచ్‌ఎం ఎస్.సైదులు, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, ఆంజనేయులు, కిరణ్‌కుమార్, కాటమయ్య, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి పేదలకు పంచాలి

నల్లగొండ : జిల్లా కేంద్రంలో ఇళ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వ భూమిని ఉచితంగా పంపిణీ చేయాలని కోరుతూ సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ఆధ్వర్యంలో సీపీఐ నాయకులు శుక్రవారం కలెక్టర్ ఆర్ వి కర్ణన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ పట్టణంలో అన్నేశ్వరమ్మ గుట్ట చుట్టూ ఉన్న సుమారు 50 ఎకరాల ప్రభుత్వ భూమి రియల్ ఎస్టేట్ వ్యాపారుల చేతిలో అన్యాక్రాంతం అవుతోందని ఆరోపించారు. ఈ భూమిని పట్టణంలోని అర్హులైన పేదలకు పంచాలని కోరారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, సుజాత, కౌసల్య, పాండరమ్మ, రాధ, జమీల, రేణుక, సవేరా, విగ్నేశ్వరి పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి



నార్కట్‌పల్లి : సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న జెడ్పీ చైర్మన్ బండా, ఎమ్మెల్యే చిరుమర్తి

నార్కట్‌పల్లి : ప్రజాప్రతినిధులు తమ సొంత గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఏనుగులదోరి గ్రామంలో రూ.10 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి వారు శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి, ఎంపీటీసీలు మేకల రాజిరెడ్డి, పుల్లెంల ముత్తయ్య, సర్పంచ్‌లు మహేశ్వరం సతీష్, కొత్త నర్సింహ, ఉప సర్పంచ్ పాటి అచ్చిరెడ్డి, పాటి వెంకట్‌రెడ్డి, పాల్గొన్నారు.

గోపాలమిత్రల వినతి

ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల్లో గోపాలమిత్ర సభ్యులకు అవకాశం కల్పించాలని కోరుతూ శుక్రవారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు గోపాలమిత్ర యూనియన్ నాయకులు వినతి పత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో గోపాలమిత్రలు చిరుమర్తి వెంకన్న, ఎం. నర్సింహ, రమేష్, చెరుకు శ్రీను, శంభులింగం, యాదయ్య, ముత్తయ్య, డి. నర్సింహ, సత్యనారాయణ, భాస్కర్, భిక్షం తదితరులున్నారు.

చేనేత కార్మికుల సంక్షేమానికి పెద్దపీట

నకిరేకల్ : చేనేత కార్మికుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నకిరేకల్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గ స్థాయి జాతీయ చేనేత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ 2016–17 నుంచి తెలంగాణ ప్రభుత్వం చేనేత రంగానికి ప్రతి ఏడాది రూ.120 కోట్ల చొప్పున కేటాయిస్తూ వస్తోందన్నారు. చేనేత మిత్ర పథకం ద్వారా దాదాపు 50 శాతం రాయితీని వస్త్రాలు, రసాయనాల కొనుగోలుపై అందిస్తోందన్నారు. అనంతరం పలువురు చేనేత కార్మికులకు బీమా చెక్కులు అందజేశారు. చేనేత జౌళి శాఖ ఏడీ ద్వారక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి నాగలత, డీఓ రంజిత్, ఏడీఓ గోపాల్, మార్కెట్ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీటీసీ మాధ ధనలక్ష్మీ, మాజీ జెడ్పీటీసీ పెండెం ధనలక్ష్మీ, పెండెం సదానందం, యలగందుల కృష్ణమూర్తి, రావిరాల మల్లయ్య, చిలుకూరి జనార్దన్, గుర్రం గణేష్, చిలుకూరి అంజయ్య, చిలుకూరి లక్ష్మీనర్సయ్య, దుస్స సత్యనారాయణ పాల్గొన్నారు.

మోదినిగూడెం సర్పంచ్ బీఆర్ఎస్‌లో చేరిక

నకిరేకల్ మండలంలోని మోదినిగూడెం గ్రామ సర్పంచ్ పగడాల సైదులు తన అనుచరులు 100 మందితో కలిసి నకిరేల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు ప్రగడపు నవీన్‌రావు, యల్లపురెడ్డి సైదిరెడ్డి, జెడ్పీటీసీ మాధ ధనలక్ష్మీ నగేష పీఏసీఎస్ చైర్మన్ పల్‌రెడ్డి మహిందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

చిట్యాల : మండలంలోని ఏపూరు గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు శుక్రవారం నార్కట్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారిలో బాతరాజు వెంకటేష్, సూరేపల్లి కృష్ణ, కొనతం వెంకటేష్, తాటి మధు, అంతటి రవితేజ, తర్ర సాయి, చికిన మెట్ల శంకర్ లతోపాటు మరికొందరు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పాలెం మల్లేష్‌గౌడ్, కొలను సతీష్‌గౌడ్, ఎంపల్ల భూపాల్‌రెడ్డి, పాలెం మహేష్, దేవతల శివ, సామ నరేష్, ఎల్లంకి సురేష్, బండ సురేష్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత



కట్టంగూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

కట్టంగూర్ : పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కాళిందిని అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్వచ్ఛ భారత్ మిషన్‌పై వ్యాసరచన, వకృత్వ, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే అంటువ్యాధులను నివారించవచ్చని అన్నారు. ప్రతి విద్యార్థి ఒక మొక్క చొప్పున నాటాలని సూచించారు. ఇంకుడు గుంతలు, భూగర్భ జలాలపై అవగాహన కల్పించారు. అనంతరం పోటీల్లో గెలిచిన విద్యార్థులకు ఆమె బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం జ్యోతి, డీఆర్‌డీఏ అధికారులు శంకర్‌బాబు, ఖాజామొయినుద్దీన్, ఏపీఓ రాంమోహన్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, లోహిత్, నర్సిరెడ్డి తదితరులు ఉన్నారు.

హాస్టళ్ల పరిశీలన

చిట్యాల : జిల్లాలోని ప్రభుత్వ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని, ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉరుమడ్ల గ్రామంలోని ప్రభుత్వ హాస్టల్‌ను శుక్రవారం ఆయన కేవీపీఎస్ నాయకులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు జిట్ట నగేష్, ఐయితరాజు నర్సింహ, బెలిజ మల్లయ్య పాల్గొన్నారు.

ఎస్ఐ అభ్యర్థులకు సన్మానం



సన్మానిస్తున్న రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి

రామగిరి(నల్లగొండ): ఇటీవల వెలువడిన ఎస్ఐ పరీక్ష ఫలితాల్లో ఉద్యోగానికి ఎంపికైనవారిని జిల్లా గ్రంథాలయంలో శుక్రవారం జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయంలో చదువుకుని ఎస్ఐ ఉద్యోగానికి ఎంపిక కావడం హర్షణీయమన్నారు. గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి.బాలమ్మ, ఎస్ఐ అభ్యర్థులు అహ్మద్, ఎస్.మహేష్, రవి, శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

పథకాల పేరుతో మోసం చేస్తున్న కేసీఆర్



హామీలను వివరిస్తున్న చలమల్ల కృష్ణారెడ్డి

మర్రిగూడ : గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా త్వరలో ఎన్నికలు రానున్నాయని కొత్తగా పథకాల పేరుతో సీఎం కేసీఆర్ ప్రజలను మోసం చేస్తున్నారని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని తిరగండ్లపల్లి, తమ్ముడపల్లి, నర్సింహాపురం, అజ్జిలాపురం, యరగండ్లపల్లి, కొండూరు గ్రామాల్లో ప్రజా చైతన్యయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివన్నగూడ రిజర్వాయర్‌లో భూములు కోల్పోయిన నిర్వాసితులకు పూర్తిస్థాయిలో పరిహారం అంది న్యాయం జరిగేలా కృషి చేస్తానన్నారు. అనంతరం ఆయా గ్రామాల్లోని పలు పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దం నర్సింహగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నక్క తిరుపతయ్య, ఆదివాసి రాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడు రమావత్ శ్రీనునాయక్, నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లెం జైపాల్‌రెడ్డి, ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు సపావత్ బన్సిలాల్, సిరిపంగి శ్రీనివాస్, ఉప్పునూతల ఈశ్వర్, శంకర్, నర్సింహ, జంగయ్య పాల్గొన్నారు.

శేరి లింగోటంలో పీర్ల పండుగ

కనగల్ : మండల పరిధిలోని శేరి లింగోటం గ్రామంలో శుక్రవారం పీర్ల పండుగను ఘనంగా నిర్వహించారు. ఖాసీంస్వామి సవారును ఎత్తుకుని గ్రామంలో వీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో మట్టపల్లి పెద్ద భిక్షం, చిన్న భిక్షం, ముజావర్ జాబరుద్దీన్, అజీజ్, మాజీ సర్పంచ్ పోషమళ్ల లింగయ్య, కత్తుల యాదయ్య, హరీష్, భిక్షపతి, పోషమళ్ల వెంకన్న, మట్టపల్లి లిలంగయ్య, మారయ్య తదితరులున్నారు.

పౌష్టికాహారంతోనే గర్భిణులకు ఆరోగ్యం



నార్కట్‌పల్లి : అక్కెనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో భోజనం చేస్తున్న గర్భిణులు

మర్రిగూడ : పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా గర్భిణులు ఆరోగ్యంగా ఉంటారని డాక్టర్ దీపక్ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి వద్ద గర్భిణులకు అంగన్‌వాడీ ఆధ్వర్యంలో ఆరోగ్యలక్ష్మి భోజనాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గర్భిణులు ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకుని వైద్యుల సలహాలు పాటించాలన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు మిర్యాల పద్మ, ముమ్మడి యశోద, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

చిట్యాల : వెలిమినేడు గ్రామ పీహెచ్‌సీ వద్దకు వైద్య పరీక్షలకు వచ్చిన గర్భిణులు, బాలింతలకు శుక్రవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఆరోగ్యలక్ష్మి భోజనాలు ఏర్పాటు చేశారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పారిజాత , పీహెచ్‌సీ వైద్యాధికారి నర్సింహ, అంగన్‌వాడీ టీచర్‌లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : మండలంలోని అక్కెనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. గర్భిణులకు డాక్టర్ శ్రీనివాస్ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందజేశారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అంజలి, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు తదితరులున్నారు.

తిప్పర్తి తహసీల్దార్‌గా తిరుమలరావు

రామగిరి(నల్లగొండ): తిప్పర్తి తహసీల్దార్‌గా ఎం. తిరుమలరావు నియమితులయ్యారు. ఇక్కడ పనిచేస్తున్న పి. శ్రీనివాస్ నల్లగొండకు బదిలీ అయ్యారు. సంగారెడ్డి జిల్లాలో డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేసిన తిరుమలరావు తహసీల్దార్‌గా ప్రమోషన్ పొంది నల్లగొండ జిల్లాకు బదిలీ అయ్యారు. తిప్పర్తి డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తున్న బి. శ్రీకాంత్ ప్రమోషన్‌పై తహశీల్దార్‌గా నారాయణ్‌ఖేడ్ జిల్లాకు బదిలీ అయ్యారు.